క్లుప్తంగా

ఏఓ మధుసూదన్ సస్పెన్షన్

కొందుర్గు: మండల వ్యవసాయాధికారి మధుసూదన్‌ను సస్పెన్షన్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రైతుబంధు, రైతు బీమానిధు లు రూ.2.30కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన సంఘటనలో ఏఈఓ శ్రీశైలంను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. అయితే శనివారం కొందుర్గు మండల వ్యవసాయాధికారి మధుసూదన్‌ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. షాద్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకుడు రాజారత్నం సస్పెన్షన్ ఉత్తర్వులను మధుసూదన్‌కు అందజేశారు.

ఆపదలో అండగా..



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న మహేశ్

షాబాద్: మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లీ మహేశ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామానికి చెందిన అమీర్‌గూడెం ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ఇప్పటివరకు 15 కుటుంబాలకు ఆర్థికసాయం చేశారన్నారు. ఈ సందర్భంగా మల్లీ మహేశ్‌ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు జంగయ్య, రమేశ్, ఎల్లేశ్, విఠల్, సుమన్, రఘు, శివరాజ్, సుందర్ తదితరులున్నారు.

ఘనంగా పల్లకీసేవ



స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ ఆలయంలో శనివారం ఘనంగా స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల ఆటాపాటలు, భజనలతో స్వామివారి ఊరేగింపు జరిగింది. ఆలయ అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రచారి, కృష్ణ, ప్రమోద్, సునీల్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లతాశ్రీశైలం గౌడ్, వసంతరావు, రఘుగౌడ్, రమేశ్, రఘునందన్‌రెడ్డి, నర్సింలు, శ్రీనివాస్, లక్ష్మణ్, కిషన్‌నాయక్, రాఘవేందర్, నారాయణ, కృష్ణయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణాచారి, యాదగిరి, పద్మవెంకటేశ్, గోరియానాయక్, బచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డంతా జలమయం!



పైపులైన్ పగలడంతో వృథాగా పోతున్న నీరు

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామం 1వ వార్డు కాలనీలో మంచినీటి పైపులైన్ పగలడంతో రోడ్డంతా జలమయం అవుతోంది. దీంతో వారం రోజులుగా వృథాగా నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. నీరు వృథాగా పోతున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆ కాలనీ వాసులు మహేశ్‌ముదిరాజ్, అశోక్‌ముదిరాజ్ తదితరులు పేర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం ఈ రోడ్డుపై వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పగిలిన పైపులైన్‌లకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. ఈ పైపులైన్ పగలడంతో పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణిని వివరణ అడగగా.. పైపులైన్ పగలడం నిజమే, త్వరలో మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

చల్లాకు సన్మానం

బడంగ్‌పేట్: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన చల్లా నర్సింహారెడ్డిని బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ సప్పిడి సుభాన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బంగారు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏపీఆర్‌ఆర్ గార్డెన్‌లో భారీ గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మీర్‌పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కవితబాల్‌రెడ్డి, కార్పొరేటర్ మానికశ్రీశైలం, కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేశ్‌గౌడ్, యాదిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ఛిద్రం.. ప్రయాణం నరకం!

- నిధులు మంజూరైనా మొదలుకాని పనులు
- వాహనదారులకు తప్పని తిప్పలు
- మరమ్మతులు చేయాలని వినతి



అధ్వానంగా వెంకటాపూర్-కనకమామిడి రోడ్డు

మొయినాబాద్: వెంకటాపూర్ నుంచి కనకమామిడి గేటు వరకు 8 కిలోమీటర్ల దూరం. రోడ్డు బాగుంటే పది నిమిషాల్లో వెళ్లొచ్చు. కానీ ప్రస్తుతం ఈ రోడ్డుపై వెళ్లేందుకు అరగంటకుపైగా సమయం పడుతోంది. దీనికి ప్రధాన కారణం రోడ్డుపై అడుగడుగునా గుంతలు ఏర్పడటమే. వెంకటాపూర్-కనకమామిడి రోడ్డు పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. పదేళ్ల క్రితం రీబీటీ వేసి వదిలేశారు. ఆ తరువాత రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడంతో నాలుగేళ్ల నుంచి రోడ్డుపై అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రోడ్డుపై రాకపోకలకు వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు మరమ్మతుల కోసం ఎనిమిది నెలల క్రితం అప్పటి ప్రభుత్వం రూ.6కోట్ల నిధులు మంజూరు చేసింది. పనులకు సైతం అప్పట్లోనే శంకుస్థాపన చేసి శిలాఫలకం వేశారు. కానీ ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదు. టెండర్లు పూర్తయినా కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పనులు మొదలుపెట్టి రోడ్డును అభివృద్ధి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నరకం చూస్తున్నాం..



కనకమామిడి నుంచి వెంకటాపూర్ వరకు రోడ్డుపై అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. సుమారు నాలుగేళ్ల నుంచి ఎలాంటి మరమ్మతులకు నోటచుకోలేదు. ఈ రోడ్డుపై వెళ్లాలంటే నరకం చూస్తున్నాం. అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు మాత్రం మొదలు పెట్టడం లేదు.

– క్యామ సిద్ధులు, కనకమామిడి

కాంట్రాక్టర్ ఆలస్యం చేస్తున్నారు..



కనకమామిడి-వెంకటాపూర్ రోడ్డు అభివృద్ధికి ఎనిమిది నెలల ముందే ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. టెండర్లలో కాంట్రాక్ట్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టడంలో ఆలస్యం చేస్తున్నారు. గతంలో ఇతర చోట్ల పనులు చేసినా బిల్లులు రాలేదని.. ఆ బిల్లులు వస్తే రోడ్డు పనులు మొదలు పెడతామని కాంట్రాక్టర్ చెబుతున్నారు. కానీ త్వరలోనే పనులు మొదలు పెట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

– విజయ్‌కుమార్, పంచాయతీరాజ్ డీఈ, మొయినాబాద్

‘మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు సరికాదు’

షాద్‌నగర్‌రూరల్: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభివృద్ధి కోసమే ఆలోచించారు తప్పా ఎవరికీ అన్యాయం చేయలేదని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో గల బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే తన పదవీ కాలంలో ప్రజలను ఇబ్బందులు పెట్టకుండా అభివృద్ధి పనులను చేపట్టారని తెలిపారు. కొత్తూరు నుంచి షాద్‌నగర్ వై జంక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ పనులకు రూ.112.75కోట్లను మంజూరు చేయించారన్నారు. రోడ్డు వెడల్పులో ప్రజల ఇళ్లకు, వారి వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పనులు చేశారన్నారు. గత ప్రభుత్వం ప్రజల ఆస్తులకు భంగం కలిగిస్తూ రోడ్డు విస్తరణ పనులను చేపట్టిందని కొందరు నాయకులు మాట్లాడటం సరికాదని విమర్శించారు. ఎన్నికల కోడ్‌తో కాంట్రాక్టర్‌కు బిల్లులు ఆలస్యమయ్యాయన్నారు. పట్టణంలోని మెయిన్‌రోడ్డు పనులు చేపట్టినప్పుడు ఎవరికీ ఇబ్బంది రాకుండా ఒక్క ఇల్లు కూల్చకుండా అందరి సమ్మతితోనే రోడ్డు పనులను పూర్తి చేశామని వివరించారు. అభివృద్ధి కోసమే ఆలోచించే మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌పై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్.నటరాజ్, కౌన్సిలర్లు జీటీ.శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు ఒగ్గుకిషోర్, నాయకులు చీపిరిరవియాదవ్, సలీం, రాఘవేందర్‌గౌడ్, శీలంశ్రీకాంత్, అశోక్, విజయ్, హన్మంత్, రఘు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

బాధితులకు న్యాయం చేయాలి

ఏసీఎఫ్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బేగరి యాదయ్య



మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న యాదయ్య తదితరులు

షాబాద్: పరిశ్రమల పేరుతో చందనవెల్లి గ్రామంలో భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని ఏసీఎఫ్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బేగరి యాదయ్య పేర్కొన్నారు. శనివారం నగరంలో ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి చందనవెల్లి గ్రామంలో సర్వే నెంబర్ 190లో 1200 వందల ఎకరాల భూమిని గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల నుంచి తీసుకుంది. అప్పట్లో ఎకరాకు రైతులకు రూ.9లక్షలు నష్టపరిహారం కొంత మందికే చెల్లించారు. మిగతా రైతులకు జరిగిన అక్రమాలపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు తమకు అనుకూలంగా ఉన్నవారి పేర్లు, అసలు భూమి లేనివారి పేర్లు రాసి నష్టపరిహారం డబ్బులు ఇప్పించారని తెలిపారు. వారిపై చర్యలు తీసుకోసుకోవాలని కోరారు. సీతారాంపూర్ గ్రామంలో దేవాదాయశాఖకు సంబంధించిన భూమిని కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారంతో పాటు 150 గజాల ప్లాట్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అదే విధంగా చందనవెల్లి గ్రామంలో భూములు కోల్పోయిన రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించి 200 గజాల ప్లాటు ఇప్పించాలని కోరారు. మంత్రి వెంటనే స్పందించి మాట్లాడుతూ.. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందే విధంగా తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు వడ్డే మహేందర్, బుర్గుల మల్లేశ్‌గౌడ్, సత్తయ్య తదితరులున్నారు.

బీజేపీకే ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబుమాదిగ



సమావేశంలో పాల్గొన్న ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు

చేవెళ్ల: ఎస్సీ వర్గీకరణపై సానుకూలంగా ముందడుగు వేసిన బీజేపీ పక్షానే ఎమ్మార్పీఎస్ ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎండగట్టాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి.నర్సింహ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌రావు మాదిగలు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయమైన పోరాటం ఉద్యమం విజయ తీరాలకు చేరుకుందన్నారు. ప్రధాని మోదీ చొరవతో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తులతో వర్గీకరణపై 3 రోజుల విచారణలో సానుకూలమైన తీర్పు వస్తుందనే నమ్మకం ఉందన్నారు. అందుకే వర్గీకరణకు అనుకూలంగా ఉన్న బీజేపీకే ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం మాదిగ, మాదిగ ఉపకులాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసేందుకు ఎమ్మార్పీఎస్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రచార కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ ఇన్‌చార్జిగా క్యాసారం శంకర్‌రావు మాదిగ, కో–ఇన్‌చార్జిలుగా ప్రవీణ్‌కుమార్, శంకర్, భానుప్రసాద్‌లు, సభ్యులుగా శ్రీనివాస్, వెంకటయ్య, ప్రవీణ్, మహేందర్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు శివప్రసాద్, లక్ష్మయ్య, నర్సింలు, మహేందర్, చందు, నరేశ్, కృష్ణ పాల్గొన్నారు.

దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య



హరిభూషన్‌ను సన్మానిస్తున్న నాయకులు

షాద్‌నగర్: దేశం మరింత అభివృద్ధి చెందాలంటే అది కేవలం బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన పార్టీ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం ప్రధాని మోదీ అనేక సంక్షేమ పథకాలను చేపట్టారన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పదేళ్ల కాలంలో ప్రధాని ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను అఖండ మెజార్టీతో గెలిపించి ఢిల్లీకి పంపించాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన హరిభూషణ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, చెంది మహేందర్‌రెడ్డి, వెంకటేశ్, అశోక్‌గౌడ్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

మీర్‌పేట: వేసవి దృష్ట్యా కార్పొరేషన్‌లో నీటి సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మీర్‌పేట మేయర్ దుర్గాదీప్‌లాల్ చౌహాన్ అధికారులకు సూచించారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జలమండలి అధికారులు, వాటర్‌మెన్‌లతో మేయర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ పరిధిలో సమస్యలు తలెత్తితే వాటర్‌మెన్‌లు జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, డీఈ వెంకన్న, ఏఈలు శ్రీనివాసులు, మహిపాల్, జలమండలి ఏఈ వివేక్, ఫ్లోర్‌లీడర్ భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌పీ గ్యాస్ షాపీ పాయింట్ ఏర్పాటు



గ్యాస్ ఏఆర్‌బీ షాపీ పాయింట్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

షాబాద్: గ్యాస్ వినియోగదారుల సౌకర్యార్థం మండలంలో అందుబాటులో ఉండే విధంగా హెచ్‌పీ గ్యాస్ ఏఆర్‌బీ షాపీ పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు హెచ్‌పీ గ్యాస్ జిల్లా సేల్స్ అధికారి కోమాల శివకృష్ణ అన్నారు. మండలంలోని హైతాబాద్ గ్రామంలో శనివారం ఈ గ్యాస్ షాపీ పాయింట్ కేంద్రాన్ని ఆయన షాద్‌నగర్‌లోని గురుకృప గ్యాస్ ఏజెన్సీ సర్వీస్ డీలర్ శ్రీనివాస్‌బాబు, దిలీప్, కుమార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్‌పీ గ్యాస్ వినియోగదారుల సౌకర్యం కోసం గ్యాస్ ఏఈఆర్‌బీ షాపీ పాయింట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీంతో ఈ ప్రాంతంలో పరిశ్రమలలో పనిచేసే కార్మికులు ఎక్కువగా ఉండటంతో వారికి కావాల్సిన గ్యాస్ సిలిండర్లు, ఇతర ఉత్పత్తులు వినియోగదారులు ఈ పాయింట్ వద్ద బుక్ చేసుకొని తీసుకెళ్లటం, కొత్త కనెక్షన్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవటం లాంటి వాటికి ఈ కేంద్రం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈ పాయింట్‌లో ప్రజలకు అవసరమైన రెండు కేజీలు, 5 కేజీ, 19 కేజీల గ్యాస్ సిలిండర్‌లు అందుబాటులో ఉంచటంతో పాటు గ్యాస్‌కు సంబంధించిన ఇతర ఉత్పత్తులు ఉంటాయని చెప్పారు. వీటిని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏజెన్సీ సభ్యులు కిరణ్, ఇస్మాయిల్, అఖిల్ తదితరులు ఉన్నారు.

భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితోనే స్వాతంత్య్రం



చేవెళ్ల: చేవెళ్లలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



షాద్‌నగర్‌రూరల్: ఎలికట్టలో..



కేశంపేట: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

చేవెళ్ల: దేశం కోసం భగత్‌సింగ్ చేసిన సేవలు చిరస్మరణీయమైనవని బీజేపీ నాయకులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని భగత్‌సింగ్ కాలనీ సమీపంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తి స్వాతంత్య్రం రావటానికి నాందిగా మారిందన్నారు. ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, నాయకులు బి.శ్రీను, నవయువ అసోసియేషన్ అధ్యక్షుడు సాయికుమార్, సభ్యులు శివశంకర్, కృష్ణనాయక్, మల్లేశ్, రామకృష్ణ, రాజు, సత్యనారాయణ, వెంకటేశ్, కుమార్, ముకేశ్,ఉన్నారు.

నూతన విద్యావిధానం రద్దుకు పోరాడాలి: పీడీఎస్‌యూ, సీపీఎం

భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో నూతన విద్యావిధానం 2020 రద్దుకు పోరాడాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజేశ్, సీపీఎం నియోజకవర్గ ఇన్‌చార్జి దేవేందర్ అన్నారు. చేవెళ్లలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని నూతన విద్యావిధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శ్రీకాంత్, అశోక్, కిరణ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

ప్రాథమిక పాఠశాలలో..

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రాసుమల్లగూడ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం నర్సింలుగౌడ్ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్య్రం కోసం భగత్‌సింగ్ చేసిన పోరాటాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఫర్హానా భేగం, అంగన్‌వాడీ టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలికట్టలో

మండల పరిధిలోని ఎలికట్టలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాయిప్రసాద్ యాదవ్, మల్లేశ్‌పూజారి, నర్సింహ, చంద్రయ్య, శివ, పరమేశ్‌రెడ్డి, యాదయ్య, యూసుఫ్, శ్యాంకుమార్, బోనయ్య, చెన్నయ్య, శ్రీను, సురేశ్, శ్రీకాంత్, శివ, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట: మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుకుదేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యాయులు ప్రకాశ్, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి చిన్నారావు, పార్వతమ్మ, రజిని, ఆనంద్‌కుమార్, అప్పారావు, రాఘవేందర్, పరశురాములు, వీరారెడ్డి, నారాయణరావు, అశోక్, లక్ష్మణ్, రామకృష్ణ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.